GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
టీ-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : బుధవారం- అక్టోబర్ 25- 2023
పేజీలు : 3




# తగ్గేదేలే

- కౌన్ బనేగా కాంగ్రెస్ సీఎం
- ముఖ్యమంత్రి రేసులో సీనియర్లు

**టీ మీడియా, అక్టోబర్ 24,హైదరాబాద్:**

అలకలు, కలహాలు ఇంకా చల్లారనే లేదు. ఇల్లు అలకగానే పండగయినట్టు ఎన్నికల షెడ్యూల్ ఇలా వచ్చిందో లేదో అలా ముఖ్యమంత్రి పదవి కోసం రేసు మొదలైంది. ఎవరికి వారు తాము సీఎం రేసులో ఉన్నామని దరువేస్తున్నారు సీనియర్లు. సీనియర్ జానారెడ్డి సాబ్%ౠ% తన మన్ కీ బాత్ ఏంటో కుండ బద్దలు కొట్టారు. సీఎం సీఎం అని కార్యకర్తలు నినాదాలు చేస్తున్న టైమ్‌లో.. పక్కా టైమింగ్‌తో తన స్టయిల్‌లో ఓ క్లారిటీ ఇచ్చారాయన. నేను పదవుల్ని వెదుక్కుంటూ వెళ్లను. పదవే నన్ను వెదుక్కుంటూ వస్తుందన్నారు.జానాసాబ్ భరోసా కీ పీఛే క్యా హై! కర్నాటకలో సిద్ధరామయ్యను వరించినట్టుగా సీనియార్టీ కోటాలో తనకు సీఎం పదవి సిద్ధిస్తుందనే ధీమాలో వున్నారా?.. మొన్నటి దాక మౌనమే నా భాష అన్నట్టుగా వున్న జానారెడ్డి.. ఇప్పుడు యాక్టివ్ అయ్యారు. పైగా బుజ్జగింపుల కమిటీ చైర్మన్‌గా పెద్దరికంతో కాంగ్రెస్ ఇంటిని చక్కదిద్దే బాధ్యతను భుజానికెత్తుకున్నారు. అలా తన బలాన్ని, బలగాన్ని పెంచుకుంటన్నారా? హైకమాండ్ నుంచి భరోసా సాధించారా? ఎంత ఎక్కువ మంది సీఎం పదవికి పోటీ పడితే తనకంత బలమని భావిస్తున్నారు. పోటీ ఎక్కువైతే మధ్యే మార్గంగా సీనియార్టీకి అవకాశం దక్కడం ఖాయం. అందుకు కర్నాటక కాంగ్రెస్ సీఎంయే నిదర్శనమనే లెక్కుందా?సిద్దరామయ్య లెక్క జానారెడ్డికి కూడా ఛాన్స్ దక్కితే.. మరి పీసీసీ చీఫ్ రేవంత్ సీఎం డ్రీమ్స్ పరిస్థితి ఏంటీ? డీకే శివకుమార్ తరహాలో 5 బై 2%ౠ% సెకండ్ టర్మ్ సీఎంగిరి రేవంత్‌కు దక్కుతుందా? షెడ్యూల్ ప్రకారమే ఎలక్షన్ బెల్ మోగింది. కానీ కాంగ్రెస్‌లో మాత్రం ముఖ్యమంత్రి రేసు ముందస్తుగానే జోరందుకుంది. రేవంత్ ఏకంగా టైమ్..డేట్..ప్లేస్‌తో సహా ప్రమాణ స్వీకారానికి ముహర్తం ఫిక్స్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం చేస్తుందన్నారు. మరి ఆ సంతకం ఎవరదవుతుంది?. రేవంత్ అనే నేను.. అనడానికి రిహార్సల్స్ చేస్తూ లీక్ ఇచ్చారా? తానే సీఎంనని తెలియాల్సిన వాళ్లకు తెలిసేలా చెప్పారా? అనేది ఓ చర్చ.గెలుపు సంగతేమో కానీ నేనే సీఎం అంటూ సీనియర్లు ఒకరెనక ఒకరు తమ మనసులో ముచ్చట బయటపెడతున్నారు. ఇప్పుడే కావచ్చు ఎప్పుడైనా కావచ్చు%ౠ% కావడం కాస్త లేటయినా సీఎం అయితీరడం మాత్రం పక్కా అంటూ కార్యకర్తలను హుషారెత్తించారు కోమటిరెడ్డి. టు టర్మ్ పీసీసీ చీఫ్ ..ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరు కూడా ముఖ్యమంత్రి రేసులో రీసౌండిస్తోంది. ఆ మ్యాటర్‌లో ఆయన కూడా కాన్ఫిడెంట్‌గా వున్నట్టున్నారు.రాహుల్ జోడోయాత్రకు అనుబంధంగా తెలంగాణలో పాదయాత్ర చేపట్టిన భట్టి విక్రమార్క కూడా ముఖ్యమంత్రి ఆశావహుల్లోఅగ్రస్థానంలో ఉన్నారు. సీఎం పదవిపై టీవీ9 బిగ్ న్యూస్ బిగ్ డిబెట్‌లో తన మనసులో మాట చెప్పేశారు భట్టి విక్రమార్క. దళితులకు ముఖ్యమంత్రి పదవి అనే



పాయింట్‌పై రాజకీయంగా హాట్ హాట్‌చర్చ జరుగుతోంది. ఆ బాటలో భట్టికి సీఎంఛాన్స్ గ్యారెంటీ అని గట్టి నమ్మకంతో వున్నారు ఆయన అనుచరులు.ఇక వై నాట్ మీ.. సీఎం కా రేస్ మే మై హుంనా అంటే సింహగర్జన చేశారు జగ్గారెడ్డి. తూర్పు పడమరైనా.. పడమర తూర్పైనా ఈ విషయంలో తగ్గేదే లే అన్నట్టుగా సంకేతాలిచ్చారు తూర్పుజయప్రకాశ్ రెడ్డి ఘ్రమ్ సంగారెడ్డి . పదేళ్లకైనా సరే ముఖ్యమంత్రిని అయితీరుతానన్నారుఎవరి నమ్మకం వాళ్లదే. మరి ముఖ్యమంత్రి రేసులో బీసీ ఆవాజ్ ఏది? ఎక్కడ? మాణిక్‌రావ్ ఠాక్రే చెప్పినట్టుగా కాంగ్రెస్‌లో అందరూ సీఎం అభ్యర్థులే!. ఏ లీడర్‌ని కదిపినా మాకేం తక్కువ అనే మాట వినిపిస్తోంది. ఎవరికి వాళ్లు తామే ముఖ్యమంత్రి అభ్యర్థి అంటారు. అనడమే కాదు%ౠ% కార్యకర్తలతోనూ నినాదాలు కూడా చేయించుకుంటారు. 2014, 2018 ఎన్నికల్లో ఇదే జరిగింది, ఇప్పుడు 2023లోనూ అదే జరుగుతోంది. కాంగ్రెస్‌లో సీనియర్ల సీఎం డ్రీమ్స్ ఫ్రేమ్‌లో ఇంకెన్ని వాయిస్‌లు తెరపైకి రానున్నాయో.

## మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజ్ ను పరిశీలించిన కేంద్ర బృందం

**టీ మీడియా, అక్టోబర్ 24, భూపాలపల్లి:**



కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజ్ కుంగిన నేపథ్యంలో కేంద్ర బృందం ఆ ప్రాంతాన్ని పరిశీలించింది. వంతెన కుంగిన ఘటనపై ఆరుగురు నిపుణులతో కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ.. మంగళవారం బ్యారేజ్‌ను పరిశీలించింది. వంతెన కుంగిన ప్రాంతాన్ని, పగుళ్లు ఏర్పడిన ప్రదేశాన్ని కేంద్ర బృందం సభ్యులు ప్రత్యక్షంగా పరిశీలించారు. 20వ పిల్లర్ వద్ద నిచ్చెన సాయంతో కిందకు దిగి దెబ్బతిన్న ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. శనివారం రాత్రి ఏం జరిగిందన్నది ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిశీలన పూర్తయిన తర్వాత బ్యారేజీ నుంచి కేంద్ర బృందం సభ్యులు వెనుదిరిగారు. ఒకటి.. రెండు రోజుల్లో కేంద్ర జలశక్తి శాఖకు నివేదిక అందజేయనున్నట్టు సమాచారం. కేంద్ర బృందం వెంట కాళేశ్వరం ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు, ఎల్అండ్‌టీ ప్రతినిధులు ఉన్నారు.మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన నేపథ్యంలో నీటిని విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నీటి మట్టం కనిష్ఠ స్థాయికి చేరింది. బ్యారేజ్ ఎగువ నుంచి 57 గేట్ల ద్వారా 22,500 క్యూసెక్కుల వరదను దిగువకు విడిచిపెట్టారు. ఈ నెల 21న రాత్రి భారీ శబ్దంతో బ్యారేజ్ 20వ పియర్ కుంగిపోయింది. దీంతో బి-బ్లాకులోని 18, 19, 20, 21 పిల్లర్ల మధ్య ఉన్న వంతెన ఒక అడుగు మేర కుంగిపోయింది. బ్యారేజీ.. క్రస్టు గేటుకు మధ్య పగుళ్లు వచ్చాయి. గోదావరిపై ఉన్న ఈ బ్యారేజీకి ఒకవైపు మహారాష్ట్ర, రెండోవైపు తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయి. దీంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

## శునకాల స్వైర విహారం

- మహిళకు గాయాలు

**టీ మీడియా, అక్టోబర్ 24, తాండూర్ :**



మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం 3 గ్రామంలో విచ్చల విడిగా పిచ్చి కుక్కలు తిరుగుతున్నాయని దాడిలో మహిళకు గాయాలయ్యాయని ప్రజలు బయందొనలకు గురియావుతున్నారు. ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పిచ్చి కుక్కల బారినుండి కాపాడాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## స్వేచ్ఛాగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ప్రలోభాలకు గురిచేస్తే ఫిర్యాదు చేయండి.. వెంటనే స్పందిస్తాం
- మల్కాజిగిరి డీసీపీ జానకి

**టీ మీడియా, అక్టోబర్ 24, జవహర్ నగర్ :**




ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా జరిపేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, పౌరులంతా స్వేచ్ఛాగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మల్కాజిరిగి డీసీపీ జానకి అన్నారు. శాంతియుతంగా ఎన్నికలను అందరం కలిసి నిర్వహించుకుందామని డీసీపీ జానకి ఆధ్వర్యంలో సెంట్రల్ ఫోర్స్, జవహర్ నగర్ పోలీసులు సంయుక్తంగా దమ్మాయిగూడ నుంచి జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయం వరకు ప్లగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ జానకి మాట్లాడుతూ డబ్బు, మద్యం అక్రమ తరలింపుపై స్పెషల్ ఫోకస్ పెట్టామని, బెల్ట్ దుకాణాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని, ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం దమ్మాయిగూడ నుంచి జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ప్లగా మార్చ్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అడిషినల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ ఏసీపీ రవీందర్, జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం, ఎస్సైలు అనిల్ కుమార్ యాదవ్, అనిల్కుమార్రెడ్డి, లక్ష్మణ్, వేణుమాధర్, జవహర్నగర్ పోలీసులు పాల్గొన్నారు.



## హమాస్ స్థావరాలపై విరుచుకుపడిన ఇజ్రాయెల్

**టీ మీడియా, అక్టోబర్ 24, జెరూసలెం :**

గాజాలో మిలిటెంట్ గ్రూప్ హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. 400 మిలిటెంట్ టార్గెట్లపై ఫోకస్ చేస్తూ దాడులను తీవ్రతరం చేసింది. సోమవారం రాత్రి నుంచి కొనసాగుతున్న దాడుల్లో డజన్ల కొద్దీ హమాస్ ఫైటర్లను మట్టుబెట్టామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. వీరిలో ముగ్గురు డిప్యూటీ బెటాలియన్ కమాండర్లు ఉన్నారని వెల్లడించింది. సముద్రం నుంచి సొరంగ మార్గం ద్వారా ఇజ్రాయెల్‌లోకి చొచ్చుకువచ్చేందుకు హమాస్‌కు సహకరించే టన్నెల్‌తో పాటు మసీదుల్లో హమాస్ కమాండ్ సెంటర్లను ధ్వంసం చేశామని పేర్కొంది. మరోవైపు హమాస్‌తో యుద్ధంలో భాగంగా గాజా స్ట్రిప్‌పై దాడులను మరింత తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. యుద్ధాన్ని తదుపరి దశకు తీసుకెళ్లేందుకు అనుకూల పరిస్థితులు సృష్టించుకోవడమే లక్ష్యంగా పెట్టుకొన్నట్టు ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తాజాగా వెల్లడించారు. గాజా సిటీలోని పౌరులు దక్షిణ గాజాలోకి వెళ్లిపోవాలని ఆయన మరోసారి పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు గాజాపై వైమానిక దాడులు చేస్తున్న ఇజ్రాయెల్.. హమాస్‌ను పూర్తిగా నాశనం చేసే లక్ష్యంతో తదుపరి భూతల దాడులు చేపట్టాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

## తెలంగాణ పాల పిట్ట కేసీఆర్ : మంత్రి హరీశ్ రావు

**టీ మీడియా, అక్టోబర్ 24, సంగారెడ్డి :**



తెలంగాణ పాల పిట్ట సీఎం కేసీఆర్. తెలంగాణలో కేసీఆర్ ఒకవైపు.. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకి ఎక్కుపెట్టిన వ్యక్తులు మరో వైపు ఉన్నారు. తేల్చుకోవాల్సింది ప్రజలేనని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యం నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విధానాలపై మంత్రి ఫైర్ అయ్యారు. ఓటుకు నోటు %--% నోటుకు సీటు అనే వాళ్లు, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయని వ్యక్తి తెలంగాణను ఎలా అభివృధి చేస్తారని ప్రశ్నించారు. పార్టీ ఆదేశానికి కట్టుబడి సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ సారి సంగారెడ్డిలో గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. పార్టీ పట్నం మాణిక్యం, ఆయన అనుచరులను కాపాడుకుంటున్నది. కర్ణాటక రైతులు కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేశామని అక్కడి ప్రభుత్వాన్ని తిడుతున్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు లేవు అని ప్రశ్నించారు. దేశంలో కరెంటు కోతలు ఉంటే మనం నాణ్యమైన కరెంటు ఇస్తున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ధరణి వద్దు అంటున్నది. ధరణి వద్దు అంటే పటేల్ పట్వారీ వ్యవస్థ తెస్తారా? ధరణిలో లోపాలు ఉంటే సరి చేస్తామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ కంప్యూటర్ మా నాన్న తెచ్చాడు అన్నారు. ఇప్పుడు మేం చేసేంది కంప్యూటరీకరణ. రాష్ట్రం కేసీఆర్ చేతిలో ఉంటేనే సుభిక్షంగా ఉంటుందని మంత్రి తెలిపారు.

## మళ్లీ గెలిస్తే కులగణన చేపడతాం

- ఛత్తీస్‌ఘఢ్ సీఎం భూపేష్ బఘేల్

**టీ మీడియా, అక్టోబర్ 24, రాయ్‌పూర్ :**




కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికార పగ్గాలు చేపడితే రాష్ట్రంలో కులగణన చేపడుతుందని ఛత్తీస్‌ఘఢ్ సీఎం భూపేష్ బఘేల్ హామీ ఇచ్చారు. రైతుల రుణాలను మాఫీ చేస్తామని ఆయన ట్విట్టర్ వేదికగా వాగ్దానం చేశారు. రుణమాఫీతో రాష్ట్రంలోని 22 లక్షల మందికి పైగా రైతులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. 17.5 లక్షల మందికి ఇండ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ సర్కార్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలందరికీ మేలు చేస్తామని పేర్కొన్నారు. ఇక ఛత్తీస్‌ఘఢ్‌లో అధికారం నిలుపుకునేందుకు పాలక కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతుండగా ప్రభుత్వ వ్యతిరేకతను సొమ్ము చేసుకుని అందలం ఎక్కాలని కాషాయ పార్టీ చెమటోడుస్తోంది. ఛత్తీస్‌ఘఢ్‌లో నవంబర్ 7, నవంబర్ 17న రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

## కార్పొరేషన్లో వైభవంగా దసరా వేడుకలు

**టీ మీడియా, అక్టోబర్ 24, జవహర్ నగర్ :**



కార్పొరేషన్లో దసరా వేడుకలు అంగరంగా వైభంగా జరిగాయి. జమ్మిచెట్లుకు పూజలు చేసి ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ ఆప్యాయతను చాటుకున్నారు. జవహర్ నగర్ లోని 28 డివిజన్లలో ప్రజలు సంతోషంగా దసరా పండుగను జరుపుకున్నారు. మేయర్ మేకల కావ్య బృందావనా కాలనీలో జమ్మిచెట్టును ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కోఆప్షన్సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. మంత్రి మల్లారెడ్డిని కలిసిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు. దసరా పండుగను పురస్కరించుకొని మంత్రి మల్లారెడ్డిని కలసి జమ్మి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, జిల్లా నాయకుడు మేకల అయ్యప్ప, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## తమిళనాడులో ఘోర రోడ్డుప్రమాదం

- ఏడుగురు మృతి

**టీ మీడియా, అక్టోబర్ 24, చెన్నై :**

తమిళనాడులోని తిరువన్నమలైలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. అందన్‌పూర్ బైపాస్ వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. టాటా సుమో %--% బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. టాటా సుమో తిరువన్నమలై నుంచి బెంగళూరు వెళ్తుండగా సేంగం వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో సుమోలో 10 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో ఏడుగురు చనిపోగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. బస్సులో ఉన్న ప్రయాణికుల్లో 10 మందికి గాయాలయ్యాయి. మొత్తం 14 మంది సెంగం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు.



## తెలంగాణపై ఈసీ డేగ కన్ను..

**-అసెంబ్లీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత**

**టీ మీడియా, అక్టోబర్ 24,హైదరబాద్:**
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాలపై ఈసీ నిఘా మరింత పెంచుతోంది. శాంతి భద్రతలకు భంగం కలుగకుండా ఈసీ ఆదేశాలతో సెంట్రల్ ఫోర్సెస్ ఎంట్రీ ఇచ్చాయి. దానిలో భాగంగా.. 100 కంపెనీల కేంద్ర బలగాలు తెలంగాణకు చేరుకున్నాయి. నామినేషన్ల ఎన్నికల సమయానికి మరికొన్ని బలగాలు రాష్ట్రానికి చేరుకోనున్నాయి. గతంతో పోలిస్తే రెట్టింపుగా సుమారు 20వేల కేంద్ర బలగాలు రంగంలోకి దిగబోతున్నాయి. ప్రస్తుతానికి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్, అస్సాం రైఫిల్స్ బోర్డర్స్ సెక్యూరిటీ ఫోర్స్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ తెలంగాణకు చేరుకున్నారు. భూపాలపల్లి జిల్లాకు చేరాయి సెంట్రల్ ఫోర్సెస్. హమ్ ఆగయా అనే సంకేతాలిస్తూ కవాతు నిర్వహించారు జవాన్లు. భూపాలపల్లి పట్టణంలోని ఐదో గని స్వాగత తోరణం నుంచి హనుమాన్ ఆలయం వరకు బలగాల కవాతు కొనసాగింది. ఎన్నికల నేపథ్యంలో పటిష్ఠ బందోబస్తుకు జిల్లా పోలీసులకు సహాయంగా కేంద్ర బలగాలు ఉంటాయన్నారు డీఎస్పీ రాములు. ఎన్నికలు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోనూ కేంద్ర బలగాలు అడుగు పెట్టాయి. నర్సంపేట పట్టణంలో పోలీసులు, కేంద్ర బలగాలు కలిసి కవాతు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. మరోవైపు.. నిర్మల్ జిల్లాలో ల్యాండయ్యాయి కేంద్ర బలగాలు. ఎస్పీ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో నిర్మల్‌లో కవాతు నిర్వహించారు. శాంతి భద్రతలకు ఎలాంటి ఢోకా లేదన్నారు ఎస్పీ. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎక్కడ ఎలాంటి అక్రమాలు జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారాయన.

## ముఖ్యమంత్రి సన్నిహితునికి మంత్రి హోదా ..

**మండిపడుతున్న ప్రతిపక్షాలు**

**టీ మీడియా, అక్టోబర్ 24, భువనేశ్వర్ :**
ఒడిసా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సన్నిహితుడు, వ్యక్తిగత కార్యదర్శి వి.కె. పాండియన్‌కి రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ మంత్రి హోదాని కట్టబెట్టింది. పాండియన్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 5టి ( ట్రాన్స్‌ఫర్మేషన్ ఇన్షియేటివ్స్ ) మరియు నవీన్ ఒడిసా స్కీమ్ చైర్మన్‌గా నియమిస్తున్నట్లు ఒడిసా జనరల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ పబ్లిక్ గ్రీవియన్స్ డిపార్ట్‌మెంట్ ఓ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఆయన కేబినెట్ మంత్రి హోదాలో ఉంటారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. బిజెడి అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ ప్రైవేట్ సెక్రటరీగా పనిచేస్తున్న పాండియన్ ఇటీవల తన పదవికి స్వచ్ఛందంగా విరమణ చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అభ్యర్థన వచ్చిన రెండు రోజుల అనంతరం ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. పాండియన్ పార్టీలో చేరవచ్చని, వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయనకు పార్టీలో పెద్దపీట వేయవచ్చని బిజెడి వర్గాలు గతంలోనే ప్రకటించాయి. ఒడిసా కేడర్ 2000 బ్యాచ్‌కి చెందిన ఐఎఎస్ అధికారి పాండియన్ .. 2002లో ధర్మఘర్ సబ్ కలెక్టర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. 2005లో మయూర్ భంజ్ కలెక్టర్‌గా, 2007లో గంజామ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలోనే ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌కు సన్నిహితులయ్యారు. 2011లో నవీన్ పట్నాయక్ కార్యాలయంలో చేరారు. అనంతరం ప్రైవేట్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. ఆయనను ప్రైవేట్ సెక్రటరీగా నియమించడంపై బిజెడి ప్రత్యర్థుల నుండి వ్యతిరేకత వ్యక్తమైంది. సెక్రటరీ పదవిని దుర్వినియోగం చేశారని ప్రతిపక్షాలు ధ్వజమెత్తాయి.


## భారత్‌తో పాటు ఆరు దేశాలకు ఉచిత వీసాలు

**-పర్యాటక రంగానికి ప్రోత్సాహంకోసం**

**టీ మీడియా, అక్టోబర్ 24, కొలంబో :**
ఇకపై భారతీయులు ఉచిత పర్యాటక వీసాలతో శ్రీలంకలో పర్యటించవచ్చు. పర్యాటక రంగానికి ప్రోత్సాహం అందించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్రీలంక ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. భారత్‌తో పాటు మరో ఆరు దేశాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు శ్రీలంక విదేశాంగ మంత్రి అలీ సబ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. తక్షణమే అమల్లోకి రానున్న ఈ పైలెట్ ప్రాజెక్ట్ వచ్చే ఏడాది మార్చి 31 వరకు అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. భారత్‌తో పాటు రష్యా, చైనా, మలేషియా, జపాన్, ఇండోనేషియా, థాయిలాండ్ దేశాల పర్యాటకులు ఎలాంటి రుసుము లేకుండా వీసాలను పొందవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు. శ్రీలంక ప్రధాన ఆదాయ వనరైన పర్యాటక రంగంపై . అధికారిక లెక్కల ప్రకారం.. గతేడాది సెప్టెంబర్‌లో 30,000 మందికి పైగా భారత పర్యాటకులు శ్రీలంకను సందర్శించారు.

## వీధి కుక్కల దాడిలో ప్రముఖ వ్యాపారవేత్త మృతి

**టీ మీడియా, అక్టోబర్ 24,ఢిల్లీ:**



వీధి కుక్కల దాడిలో ప్రముఖ వ్యాపారవేత్త మృతి చెందారు. వాఘ్ బక్రీ టీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరాగ్ దేశాయ్ (49) కన్నుమూశారు. మెదడులో రక్తస్రావం వల్ల ఆదివారం ఆయన మరణించినట్టు కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. అక్టోబర్ 15న మార్నింగ్ వాక్‌కు వెళ్లిన ఆయనపై వీధి కుక్కలు దాడి చేయడం వల్ల పరాగ్ దేశాయ్ కిందపడినట్లుగా సన్నిహితులు చెబుతున్నారు. ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వీధి కుక్కలు దాడి చేసిన విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అహ్మదాబాద్‌లోని జైదాన్ ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ కన్నుమూశారు. పరాగ్ దేశాయ్ మృతి పట్ల వాఘ్ బక్రీ టీ కంపెనీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## మంత్రి తలసానిని కలిసిన హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్

**టీ మీడియా, అక్టోబర్ 24,హైదరాబాద్ :**



ఇటీవల జరిగిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎన్నికల్లో సెక్రటరీగా గెలిచిన దేవరాజ్, కౌన్సిల్ మెంబర్ సునీల్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. వీరికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. హెచ్‌సీఏను ఉన్నతంగా తీర్చిదిద్ది రాష్ట్రానికి పేరు తేసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా పోటీ చేసిన అమర్నాథ్, శేష్ నారాయణ, శివాలాల్ యాదవ్ లు కూడా మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. కాగా, ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా జగన్ మోహన్ రావు (యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సిఏ ప్యానెల్) విజయం సాధించారు. వైస్ ప్రెసిడెంట్ గా దల్జిత్ సింగ్ (గుడ్ గవర్నెన్స్ ప్యానేల్), సెక్రటరీగా దేవరాజు (క్రికెట్ ఫస్ట్ ప్యానెల్), జాయింట్ సెక్రటరీగా బసవరాజు (గుడ్ గవర్నెన్స్ ప్యానెల్), ట్రెజరర్‌గా సీజే శ్రీనివాస్ రావు (యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సిఏ ప్యానెల్), కౌన్సిలర్‌గా సునీల్ అగర్వాల్ (క్రికెట్ ఫస్ట్ ప్యానెల్) విజయం సాధించారు. జగన్ మోహన్ రావు ఒక్క ఓటుతో హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌గా విజయం సాధించారు.

# నిన్న నటి గాయత్రి ఇప్పుడు గౌతమి..

**తమిళనాడు బీజేపీకి వరుసగా షాక్..**

**-పార్టీని వీడుతున్న సినీ గ్లామర్**

**టీ మీడియా, అక్టోబర్ 24,చెన్నై:**
తమిళనాడులో పార్టీ బలపడుతుంది అనుకుంటున్న సమయంలో వరుస షాక్‌లు ఎదురవుతున్నాయి. సీనియర్ నటి బీజేపీలో కీలకంగా ఉంటున్న నటి గౌతమి తాడిమళ్ల భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేశారు. పార్టీని వీడడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయని బీజేపీలోని కొందరు నేతలే చెబుతుండడం విశేషం. పార్టీలో గౌతమి ఎదుగుదలకు పదేపదే కొందరు అడ్డుపడ్డారు అనేది కూడా చాలామంది చెబుతున్న మాట. గౌతమి పార్టీని వీడిన తర్వాత తమిళనాడు బిజెపిలో జరుగుతున్న పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల బీజేపీ నుంచి వరుసగా కీలక నేతలందరూ దూరమవుతున్నారు. అవన్నీ గౌతమి రాజీనామా తర్వాత చర్చకు వస్తున్నాయి. నటి గాయత్రి రఘురామ్ చాలా కాలంగా బీజేపీలో కీలకంగా పనిచేస్తున్నారు. పార్టీలో కొందరు నేతల వైఖరి నచ్చక పార్టీ నుంచి బయటకు వచ్చారు.. గాయత్రి రాజీనామా చేయక ముందు తమిళనాడు బిజెపి చీఫ్ అన్నామలై ఆమెపై సస్పెన్షన్ వేటు వేశారు. పూర్తిగా వాస్తవాలు తెలుసుకోకుండా తనపై వేటు వేయడాన్ని కూడా గాయత్రి తప్పుబట్టారు. ఇక బీజేపీలో సుదీర్ఘంగా పని చేసిన సి.టి.ఆర్ నిర్మల్ కుమార్ కూడా పార్టీకి ఈ మధ్యనే రాజీనామా చేశారు. బిజెపి తమిళనాడు సోషల్ మీడియా చీఫ్ గా పనిచేసిన నిర్మల్ కుమార్ పార్టీని వీడారు. నిన్నటి వరకు బిజెపి మిత్రపక్షంగా ఉన్న ఎడిఎంకె లో చేరారు. తమిళనాడులో జిల్లాల నుంచి 13 మంది సీనియర్లు బిజెపికి దూరంగా జరిగారు. ఇక పార్టీలో అసంతృప్తుల జాబితా చాలానే ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా సోదరుడు గంగై అమరన్ పార్టీ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గంగై అమరన్ దశబ్దానికి పైగా బిజెపిలో ఉంటున్నారు. తనకు ఎలాంటి ప్రాధాన్యత లేకపోగా అవమానాలు భరించాల్సి వస్తోందని ఆయన సన్నిహితులు చెబుతున్న మాట. ఇక తమిళనాడులో 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నలుగురు బిజెపి నుంచి గెలుపొందారు. బిజెపి లాంటి పార్టీ తమిళనాడు అసెంబ్లీలో గెలవడం సాధారణ విషయం కాదు. ద్రవిడ సిద్ధాంతాలు బలంగా ప్రభావం చూపే తమిళ గడ్డపై బీజేపీ ప్రాతినిధ్యం ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయమే. అయితే ఆ ఎమ్మెల్యేలు కూడా పార్టీ పట్ల అసంతృప్తిగా ఉన్నారు. పార్టీ నుంచి తమకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. పార్టీ అధ్యక్షుడు అన్నామలై తర్వాత చెప్పుకోదగ్గ మరో నేత లేరు అన్నట్లుగా పరిస్థితి ఉంది అనేది సీనియర్లు చెబుతున్న మాట. నటి గౌతమి.. అంతక ముందు గాయత్రి రఘురామ్, సి.టి.ఆర్ నిర్మల్ కుమార్, అనేకమంది నేతలు వరుసగా పార్టీకి రాజీనామా చేయడం, గత ఎన్నికల్లో బీజేపీ ప్రాతినిధ్యం అసెంబ్లీలో ఉండడానికి కారణమైన ఎడిఎంకేతో పొత్తు రద్దవడం



పార్టీ నేతల్లో ఆందోళన పెంచుతోంది. తమిళనాడులో పార్టీ చిన్నగా బలపడుతోంది అనుకుంటుండగా ఇలా వరుస రాజీనామాలు ఇబ్బందికరంగా మారుతున్నాయి. అందులోనూ త్వరలోనే లోకసభ ఎన్నికలు రానున్నాయి. దక్షిణాదిన అన్ని రాష్ట్రాల్లో కనీస ప్రాతినిధ్యం ఉండాలని భావిస్తున్న ఆపార్టీ అగ్రనేతల అభిప్రాయాలకు ఇక్కడ పరిస్థితులు మింగుడు పడని అంశంగా ఉంది.

# ఇప్పటికీ పాత నేతలు డిష్యుం.. డిష్యుం..

**మరో ఇద్దరు కొత్త నేతల ఎంట్రీ**

**-కాంగ్రెస్ లో అసంతృప్తి జ్వాలాలు**

**టీ మీడియా, అక్టోబర్ 24,హైదరబాద్**
:అధికారమే లక్ష్యంగా ఏకతాటిపైకి వచ్చేందుకు తెలంగాణ కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. కర్నాటక ఎన్నికల్లో వచ్చిన జోష్‌తో తెలంగాణలోనూ సత్తా చాటాలని చూస్తోంది. ప్పటికే మొదటి విడత అభ్యర్థుల జాబితా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రెండో జాబితా విడుదల కోసం మేథో మథనం చేస్తుంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో ఢిల్లీ స్థాయిలో కసరత్తు జరుగుతుంది. గెలుపు గుర్రాలను మాత్రమే బరిలో దింపేలా ప్లాన్ చేస్తోంది. అంతే ధీటుగా అసమ్మతి నేతలను దారికి తెచ్చుకునేందుకు బుజ్జగింపులు వేగవంతం చేస్తోంది. అయితే కొన్ని నియోజక వర్గాల్లో కొత్త నేతల ఎంట్రీతో టిక్కెట్ ఫైట్ ఆసక్తికర చర్చగా మారింది. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పరకాల నియోజకవర్గం నుండి నలుగురు నాయకులు టిక్కెట్ రేసులో డీ అంటే ఢీ అనుకుంటున్నారు. ఇప్పటికే ఇద్దరు పాత నాయకులు మీసాలు మెలేసుకుంటుంటే.. తాజాగా మరో ఇద్దరు కొత్త నాయకుల ఎంట్రీతో టీ కప్పులో తుఫాన్ వాతావరణం నెలకొంది. టిక్కెట్ రేసులో ఎవరికి వారు తగ్గేదే లే అంటున్నారు. కొద్ది రోజులుగా మాజీ ఎమ్ ఎల్ సి కొండా మురళి నియోజక వర్గ ఇంచార్జ్ ఇనుగల వెంకట్రామిరెడ్డి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. గతంలో కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు దిగాయి. అందులో భాగంగా పరకాలలో స్థానిక కాంగ్రెస్ నేతలు సత్యాగ్రహ దీక్షకు దిగారు. అయితే కొండా సురేఖ, ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి వర్గీయుల మధ్య ఈ సందర్భంగా విభేదాలు బయటపడ్డాయి. ఇరు వర్గాలు బహిరంగంగానే బాహాబాహీకి దిగాయి. అప్పటి నుంచి రెండు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఈ ఇద్దరు నాయకులు పరకాల టిక్కెట్ కోసం ఎవరికి వారు ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పారు. ఈ ఇద్దరు నేతలు ఎవరికీ వారు టిక్కెట్ కోసం పోటీ పడుతున్నారు. తాజాగా మరో ఇద్దరు కొత్త నేతలు ఎంట్రీ ఇచ్చారు. టిక్కెట్ మాకే అనే ధీమాతో ఉన్నారు. అన్ని హామీలతో పార్టీ కండువా కప్పుకున్నామని అప్పుడే కార్యకర్తలను ఏకం చేసే పనిలో పడ్డారు. వారిలో ఈ మధ్యే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న రేవూరి ప్రకాశ్ రెడ్డి, మాజీ మావోయిస్ట్ జాగర్ల అశోక్ అలియాస్ ఐతు ఈ ఇద్దరు టిక్కెట్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు..హన్మకొండ జిల్లా పరకాల అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఏ నాయకుడు రెండు సార్లు గెలిచిన చరిత్రలేదు. 2014, 2018 ఎన్నికల్లో వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చల్లా ధర్మారెడ్డి తన పేరిట సరికొత్త రికార్డు నమోదు చేసుకున్నారు. కొత్త చరిత్రను సృష్టించారు. తెలంగాణ కాంగ్రెస్ లో మహిళా ఫైర్ బ్రాండ్ గా ప్రత్యేక గుర్తింపున్న కొండా సురేఖపై 2018లో గెలిచి తనకంటూ ఓ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ఇప్పటిదాకా పరకాలలో ధర్మారెడ్డికి నల్లేరుపై నడకలా సాగిన రాజకీయ ప్రయాణానికి బ్రేకులు వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సొంత పార్టీలోనే ఆశావహులు పెరగడం, ఎమ్ ఎల్ సి ప్రమేయం లేకుండానే కార్యక్రమాలు నిర్వహించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. దీనికి తోడు నియోజకవర్గంపై ఫోకస్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా తిరిగి నిలబెట్టుకోవాలని తెగ ప్రయత్నాలు చేస్తోంది. దీంతో పరకాల టిక్కెట్ ను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ.. ఇక్కడి నుండి బలమైన నేతను బరిలోకి దింపాలని యోచిస్తోంది. నర్సంపేట నుండి గతంలో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన రేవూరి ప్రకాశ్ రెడ్డి గతంలో భారతీయ జనతా పార్టీ చేరిపోయారు. తెలంగాణ ఎన్నికల సమయంలో మారిన రాజకీయ పరిణామాలతో బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఇప్పటికే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం పరకాల టిక్కెట్ ఆఫర్



చేసినట్లు సమాచారం.. ఇక గాజర్ల అశోక్ అలియాస్ ఐతుకు కూడా ఈ ప్రాంతంలో మంచి పట్టుంది. బీసీ నేత, ఉద్యమ నేపథ్యం కలిగిన కుటుంబం. ములుగు సీతక్క తరహాలోనే పరకాల నుండి మాజీ మావోయిస్టును బరిలోకి దింపడం వర్కవుట్ అవుతుందని కాంగ్రెస్ అధిష్టానం బావిస్తుంది. టిక్కెట్ మాట దేవదెరుగు నలుగురు నేతలు తలోదారి పట్టడంతో పరకాలలో కాంగ్రెస్ నాలుగు ముక్కలైందని ద్వితీయ శ్రేణి క్యాడర్ తల పట్లు పట్టుకుంటున్నారు. పరకాల నియోజకవర్గంలో గెలుపు కోసం కసరత్తు చేస్తున్న పార్టీ నాయకత్వం ఈ ఆ అసంతృప్తి నేతలను ఎలా సంతృప్తి పరుస్తుందో చూడాలి.

# సిఐ, ముగ్గురు ఎస్ఐల సస్పెన్షన్

**- ఓట్ల అక్రమ తొలగింపులో బిఎల్ఓలపై ఒత్తిడి కారణం**

**-చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు**

**టీ మీడియా, అక్టోబర్ 24,బాపట్ల :**
ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో ఫారాం7 దరఖాస్తుల సమాచారాన్ని తీసుకోవడమే కాకుండా బిఎల్ఒలపై ఓట్ల తొలగింపు కోసం ఒత్తిడి చేశారనే ఆరోపణలపై మార్టూరు సిఐ టి.ఫిరోజ్, పర్చూరు ఎస్ఐ ఎన్.సి.ప్రసాద్, మార్టూరు ఎస్ఐ కె.కమలాకర్, గతంలో యద్దనపూడి ఎస్ఐగా పనిచేసిన కె.అనూక్‌లను అధికారులు సస్పెండ్ చేశారు. గుంటూరు రేంజి ఐజి పాలరాజు ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ ఈ మేరకు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల జిల్లాలో గత జులై నుంచి ఓటర్ల జాబితా సవరణ చేపట్టారు. ఈ నేపథ్యంలో పర్చూరులో 40 వేల దొంగ ఓట్లు ఉన్నాయని, గ్రామాల వారీగా ఉన్న దొంగ ఓట్లను తాము గుర్తించామని అధికార వైసిపి నేతలు అప్పట్లో ప్రకటించారు. వాటిని తొలగించేందుకు గ్రామాలలోని వైసిపి అనుయాయులతో ఫారాం7 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయించారు. దీంతో, దొంగ ఓట్ల పేరుతో పర్చూరులో ప్రతిపక్షాల ఓట్లను తొలగించేందుకు వైసిపి వారు కుట్ర చేస్తున్నారంటూ పర్చూరు టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎలాంటి చర్యలూ లేకపోవడంతో ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పర్చూరులో ఓటర్ల జాబితా తయారీలో మహిళా పోలీసులను బిఎల్ఒలుగా నియమించారు. వారితో పోలీస్ అధికారులు మార్టూరు, యద్దనపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో వాట్సాప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి, ఫారం 7 ద్వారా దాఖలైన దరఖాస్తుల విషయంలో నేరుగా జోక్యం చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. పోలీస్ అధికారులు బిఎల్ఒలతో జరిపిన వాట్సాప్ చాట్‌లను సేకరించిన ఎమ్మెల్యే వాటి స్క్రీన్ షాట్లతో సహా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. పర్చూరు నియోజకవర్గంలో 189 మంది 14 వేల ఓట్ల తొలగింపునకు అక్రమ మార్గంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసినట్లు, వాటిపై బిఎల్ఒలు తీసుకోవలసిన చర్యల గురించి సిఐ, ఎస్ఐలు బూత్ లెవల్ ఆఫీసర్లుగా ఉన్న వారితో వాట్సాప్ చాట్ ద్వారా ఆదేశాలు ఇచ్చినట్లు ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు దీనిపై జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా విచారణ చేయించారు. మార్టూరు సిఐ, ముగ్గురు ఎస్ఐలకు బిఎల్ఒలు ఫారాం7ల






సమాచారం పంపినట్లు తేలడంతో ఈ మేరకు ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపారు. ఈ అంశం ఎన్నికల కమిషన్‌తోపాటు కోర్టు పరిధిలో కూడా ఉన్న నేపథ్యంలో సదరు పోలీస్ అధికారులను తొలుత ఆర్‌కు పంపుతూ ఉత్తర్వులు ఇచ్చారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన పోలీస్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఎన్నికల కమిషన్‌తోపాటు కోర్టులో సమాధానం చెప్పుకోవడం కష్టమని భావించిన పోలీస్ ఉన్నతాధికారులు ఆ నలుగురినీ సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, పర్చూరు నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ గ్రానైట్, గ్రావెల్ తరలింపుల విషయంలో కూడా ఈ నలుగురిపై పలు ఆరోపణలు ఉన్నట్టు తెలుస్తోంది

# మళ్లీ అధికారమే లక్ష్యంగా వ్యూహం.

**బస్సు యాత్ర షెడ్యూల్ ఖరారు**

**టీ మీడియా, అక్టోబర్ 24,అమరావతి**
ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ అధికారమే లక్ష్యంగా వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ వ్యూహాలు రచిస్తోంది. నేతల వరుస పర్యటనలు, యాత్రలతో నిత్యం ప్రజల్లో ఉండేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది పార్టీ. అందులో భాగంగా బస్సుయాత్ర చేయాలని సీఎం జగన్ నిర్ణయించారు. సామాజిక న్యాయ యాత్ర పేరుతో జరిగే ఈ బస్సు యాత్రలో భాగంగా రోజూ మూడు ప్రాంతాల్లో వైసీపీ నేతలు పర్యటించనున్నారు. ఇటీవల వైసీపీ నేతలతో చర్చించిన సీఎం.. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో వైసీపీ సామాజిక న్యాయ యాత్ర కు సంబంధించిన షెడ్యూల్ ను పార్టీ అధిష్ఠానం ఫిక్స్ చేసింది. ఈ నెల 26 నుంచి నవంబర్ 9 వరకు మొదటి విడత బస్సుయాత్ర జరిగేలా వైసీపీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. ఆదివారాలు మినహా మిగిలిన ఆరు రోజులు యాత్ర కొనసాగనుంది. ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం, దక్షిణ కోస్తాలో తెనాలి, రాయలసీమలో శింగనమల నుంచి ఈ యాత్ర ప్రారంభం కానుంది. బస్సు యాత్ర షెడ్యూల్అక్టోబర్ 26 %--% ఇచ్చాపురం, తెనాలి, శింగనమల,అక్టోబర్ 27 %--% గజపతినగరం, నరసాపురం, తిరుపతి,అక్టోబర్ 28 %--% భీమిలి, చీరాల, పొద్దుటూరు,అక్టోబర్ 30 %--% పాడేరు, దెందులూరు, ఉదయగిరి,అక్టోబర్ 31 %--% ఆముదాలవలస, నందిగామ, ఆదోని,నవంబర్ 1 %--% పార్వతీపురం, కొత్తపేట, కనిగిరి,నవంబర్ 2 %--% మాడుగుల, అవనిగడ్డ, చిత్తూరు,నవంబర్ 3 %--% నరసన్నపేట, కాకినాడ రూరల్, శ్రీకాళహస్తి,నవంబర్ 4 %--% శృంగవరపుకోట, గుంటూరు ఈస్ట్, ధర్మవరం,నవంబర్ 6 %--% గాజువాక, రాజమండ్రి రూరల్, మార్కాపురం,నవంబర్ 7 %--% రాజాం, వినుకొండ, ఆళ్లగడ్డ,నవంబర్ 8 %--% సాలూరు, పాలకొల్లు, నెల్లూరు రూరల్,నవంబర్ 9 %--% అనకాపల్లి, పామర్రు, తంబళ్లపల్లె,ఇలా రాష్ట్రవ్యాప్తంగా 3 ప్రాంతాల్లో ప్రతిరోజూ యాత్ర ఉంటుంది. మొత్తంగా డిసెంబర్ 31 వరకూ 60 రోజుల



నియోజకవర్గంలో ఈ యాత్రను నిర్వహించనున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు ఈ యాత్రలో పాల్గొంటారు. వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించడమే ఈ యాత్ర ఉద్దేశం. ఎమ్మెల్యేలు, స్థానిక సమన్వయకర్తలు ఈ బస్సు యాత్రకు అధ్యక్షత వహిస్తారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, తలశిల రఘురాంలకు సీఎం జగన్ సమన్వయ బాధ్యతలను అప్పగించారు.

## ఎన్టిపిసి లో శ్రీ హనుమాన్ అకాడ ప్రదర్శన

**అకాడలో అబ్బురపరిచిన చిన్నారుల విన్యాసాలు**

**టీ మీడియా, అక్టోబర్ 24, గోదావరిఖని :**



అకాడ ప్రదర్శనలతో సోమవారం దసరా ఉత్సవాల్లో శ్రీ హనుమాన్ అకాడ ప్రదర్శన. వస్తాద్ కంది నాగరాజు మంచి జోష్ ను పెంచారు. కీర్తిశేషులు కంది రాజయ్య అకాడ వస్తాద్ జ్ఞాపకార్థం తన కుమారుడు కంది నాగరాజు ఆధ్వర్యంలో అకాడ ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్లో అకాడ ప్రదర్శనలు ఇస్తూ చిన్నారులు అదరగొట్టారు. అకాడ ప్రదర్శనలో విశ్వ భారతి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు చిన్నారులు ప్రదర్శించిన కర్ర సామ, కత్తి సాము, డాలు, స్టార్ పలు విన్యాసాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. లేటు వయస్సులోనూ యువకుడిలా కర్రసాము చేస్తూ కంది చంద్రయ్య అందరిని ఆశ్చర్యానికి గురిచేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅథితులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అకాడ లో శిక్షణ ఇచ్చి ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రాచీన యుద్ధ కలలకు జీవం పోస్తూ నేటి తరానికి ఉచితంగా అకాడ శిక్షణ ఇవ్వడం నిజంగా అకాడా పట్ల ఆ కుటుంబానికి ఉన్న బాంధవ్యాన్ని గుర్తు చేస్తుందని అన్నారు. గత 25 సంవత్సరాలుగా దసరా ఉత్సవాలలో భాగంగా ఎన్టిపిసి లో విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అకాడలో శిక్షణ ఇచ్చి ప్రతి సంవత్సరము దసరా రోజు అకాడ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు కంది నాగరాజు తెలిపారు. అకాడ ప్రదర్శనను విజయవంతం చేసిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎన్వి రమణ రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్,కంది చంద్రయ్య,కంది వెంకటేష్, కంది ఆంజనేయులు, ముత్యాల సాయిరాం, కంది సాగర్, కీర్తన్, శ్రీను,రణధీర్ వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 26న అచ్చంపేట, వనపర్తి, మునుగోడు.

**-సీఎం కేసీఆర్ పర్యటన షెడ్యూల్‌లో మార్పు.**

**టీ మీడియా, అక్టోబర్ 24,హైదరాబాద్:**



దసరా విరామం తర్వాత నవంబర్ 30న జరగనున్న శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని అధికార బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అక్టోబర్ 26న తిరిగి ప్రారంభించనున్నారు. ముందుగా అనుకున్నట్లుగా కాకుండా ఎన్నికల ప్రచారం షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటు చేసుకున్నది. నూతన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 26న అచ్చంపేట, వనపర్తి, మునుగోడులో నిర్వహించే సభల్లో సీఎం పాల్గొననున్నారు. 27న పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేటల్లో సీఎం కేసీఆర్ సభలు జరుగనున్నాయి. మిగతా సభలు యథావిధిగా జరుగనున్నాయి. ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 26వ తేదీన అచ్చంపేట, నాగర్‌కర్నూలు, మునుగోడులో సభలు జరగాల్సి ఉంది. కానీ నాగర్‌కర్నూలులో జరగాల్సిన సభను వనపర్తికి మార్చారు. మరో రోజు 27వ తేదీన పాలేరు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పర్యటించాల్సి ఉండగా.. కొత్త షెడ్యూల్ ప్రకారం పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేటకు సభలను మార్చారు. సీఎం కేసీఆర్ ప్రచార షెడ్యూల్ . అక్టోబర్ 29 కోదాడ, తుంగతుర్తి, ఆలేరు,30 జుక్కల్, బాన్సువాడ, నారాయణ్‌ఖేడ్అక్టోబర్ 31 హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ, నవంబర్ 01 సత్తుపల్లి, ఇల్లెందు,నవంబర్ 02 నిర్మల్, బాల్కొండ, ధర్మపురి,నవంబర్ 03 భైంసా(ముధోల్), ఆర్మూర్, కోరుట్ల,నవంబర్ 05 కొత్తగూడెం, ఖమ్మం,నవంబర్ 06 గద్వాల్, మఖ్తల్, నారాయణపేట,నవంబర్ 07 చెన్నూరు, మంథని, పెద్దపల్లి,నవంబర్ 08 సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి.

# ఎంతటి స్థాయికైనా ఎదిగే ఘనత స్త్రీలకు ఉంటుంది

## కానిస్టేబుల్ భదావత్ ప్రమీల

**టీ మీడియా, అక్టోబర్ 24, మంచిర్యాల :**

ఆమె ఒక పేదింటి ఆడపడుచు ఆమె ఎలాగైనా ఉద్యోగం సాధించి సమాజంలో ఒక గుర్తింపు తీసుకురావాలని చిన్నప్పుడే వారి తండ్రి గారు చనిపోయిన ఎంతో కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించిన కానిస్టేబుల్ భదావత్ ప్రమీల.

మధ్యరకం కుటుంబము నుండి వచ్చిన అపజయాలను సైతం లెక్క చేయకుండ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటూ, ఆమెలో మానసిక మనోధైర్యాన్ని నింపుకుని సాహసమే ఊపిరిగా మలుచుకుని.కష్టపడి ఉద్యోగం సాధించి సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావడం లక్ష్యంతో ఆమెలో ధైర్యాన్ని నింపుకుని పట్టుదలతో ఉద్యోగం సాధించిన కానిస్టేబుల్ భదావత్ ప్రమీల

**కుటుంబ ప్రస్తావన :**

తండ్రి భదావత్ కోబిల్య,తల్లి మొగలమ్మ ,భర్త తిరుపతి.గ్రామం భూపాలపల్లి చిన్నప్పటి నుంచి ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పోలీసు ఉద్యోగం చేయాలనే కుతూహలంతో డిగ్రీ పూర్తి చేశాక పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల పడటం వలన అప్లై చేశారు. వారి తల్లిదండ్రులకు మొత్తం




ఐదుగురు పిల్లలు ముగ్గురు అక్కలు కోమలి, రాజమ్మ, చిలకమ్మ,నీలమ్మ,ఒక అన్నయ్య వీరూ నాయక్ ఉన్నారు. చిన్నప్పుడే వారి తండ్రి గారు చనిపోయిన ఎంతో కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించిన కానిస్టేబుల్ భదావత్ ప్రమీల.వారు శిక్షణ చేస్తున్నప్పుడు వారి అన్నయ్య గారిని అనేకమంది ఆడపిల్లలకు ఇంతస్వేచ్ఛ అవసరమా ఆడపిల్లలకు పోలీస్ జాబు అవసరమా అని.ఆడపిల్లలు అంటే సమాజానికి చులకన భావం చాలా ఉండేది ఆడపిల్లలు పెళ్లి చేసుకొని అత్తగారు ఇంట్లో ఉండాలని అనే ఒక మూఢన మ్మకం ప్రభావం ఈ సమాజం అనేక మందికి ఉన్నది.వారి అన్నయ్యగారి యొక్క మాటల ను పట్టించుకోకుండా తనకంటూ ఒక ఉన్నత స్థాయిని కల్పించాలని ప్రతిరోజు ఓపికగా ప్రోత్సాహాన్ని ఇచ్చేవారు.తనకు ఈ జాబ్ రావడం కుటుంబం సభ్యులు చాలామందికి ఎంతో సంతోషాన్ని కలిగించింది

**తన విద్యాభ్యాసం :**

చిన్నప్పటి నుండి భూపాలపల్లిలో ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారు.

**పోస్టింగ్ :** మొదటి పోస్టింగ్ 2014 హనుమకొండ లోని సుబేదారి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం మంచిర్యాల్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా టీ మీడియా దినపత్రికతో వారు మాట్లాడుతూ.. ముఖ్యంగా మహిళలకు నేను చెప్పేది ఒక్కటే మేము స్త్రీలను ఈ సమాజంలో ఉన్నటువంటి వివక్షతను న్యూనతాభావం గా భావించకుండా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ముందుగా మహిళలకు కావలసినది ప్రోత్సాహం. కుటుంబ సభ్యుల నుంచి స్నేహితుల నుండి అన్నివేళలా ఉన్నట్లయితే స్త్రీలు ఎంతటి స్థాయికైనా ఎదిగే ఘనత సాధించే శక్తి స్త్రీలకు ఉంటుంది.ముందుగా మహిళలకు తెలుసుకోవాల్సింది చాలా ఉందని.చట్టాలపై మహిళా హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, కొంతమంది తల్లిదండ్రులు వాళ్ళ ఆడపిల్లలకు ముందుగా ఇంట్లోనే హెచ్చరించి పంపిస్తుంటారు.ఎవరితో మాట్లాడకు ఇంటికి సమయానికి చేరుకొని అనేక జాగ్రత్తలు చెప్పి పంపిస్తుంటారు. ఇదే హెచ్చరిక అబ్బాయికి తల్లిదండ్రులు అనేవారు చెప్పరు కనీసం మోటార్ సైకిల్ పై వెళ్తున్నప్పుడు హెల్మెట్ పెట్టుకోండి అని కూడా చెప్పారు కొంతమంది ఉన్నారు.ఆడపిల్లను కన్న తర్వాత కొద్దో గొప్పో చదివించి పెళ్లి చేసి వాళ్ళ బాధ్యత అనేది తీర్చే సుకుంటారు.కానీ ఆ అమ్మాయికి ఉన్నటువంటి లక్ష్యాన్ని గాని ఆలోచనలు గాని పట్టించుకోదు. ముందుగా తల్లిదండ్రులు ఆడపిల్ల లో ఉన్నటువంటి న్యూనతా భావాన్ని భయాన్ని పోగొట్టి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగే మహిళలుగా ప్రోత్సహించాలి.వృద్ధాశ్రమా లు తల్లిదండ్రులు పట్టించుకోని కొడుకుల ద్వారానే ఏర్పడ్డాయి కానీ కూతుళ్ల ద్వారా ఏర్పడలేదు.పోలీస్ స్టేషన్లో కొన్ని కేసులు చూసుకోవడం లేదని తల్లిదండ్రులు వచ్చి వాపోతుంటారు అప్పుడు వాళ్లను చూసి బాధ ఆనిపిస్తుంది.సమాజంలో కూడా స్త్రీ పురుషుడు అనే వివక్షతతో చూడకుండా అనేక రకాల ఎడ్యుకేట్ చేస్తూ ఉన్నత స్థాయిలో ఉంచాలని కోరుతున్నాను.

## తబితా ఆశ్రమంలో ఘనంగా దసరా వేడుకలు

- నిస్సహాయుల పిల్లలకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలి

**టీ మీడియా, అక్టోబర్ 24, గోదావరిఖని :**




తబితా ఆశ్రమంలో పిల్లలతో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్,సిపిఐ నేత టి. రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా దసర వేడుకలు ఘనంగా నిర్వహించారని తెలిపారు. దసర పండగ సందర్భంగా రామగుండం లోని తబితా ఆశ్రమంలోని పిల్లలందరికీ నూతన వస్త్రాలు అందేజేసి అనంతరం అన్నదానం పండ్లు,కూల్ డ్రింక్స్ అందజేయడం జరిగిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ...ఆశ్రమం లోని పిల్లలు నిస్సహాయులై , తల్లిదండ్రులు లేని వారు ఈ ఆశ్రమంలో సేదతీరుతూ వారికి పండుగల నేపథ్యం లో కుటుంబ సభ్యుల మధ్యలో ఉండాల్సిన పిల్లలు నిస్సహాయులై, వివిధ కారణాలతో తల్లిదండ్రులను కోల్పోయి దేవాలయం లాంటి భద్రత కలిగిన తబితా ఆశ్రమంలో సేదతీరుతున్న పిల్లల మధ్య దసరా పండుగ వేడుకలు జరుపుకోవడం ఎంతో శుభపరిణామమని అన్నారు.నేటి ఈ పిల్లలే రేపటి మేధావులని అయిన కొనియాడారు. ఈ పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలు, కార్మికవర్గం, ఉన్నతవర్గాలు, వ్యాపారవర్గాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మరియు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు ఆశ్రమం పిల్లలకు అండగా నిలవాలని ఈ పిల్లలను అభివృద్ధికై అన్ని రకాల సహకారాలు అందించాలని అయిన దినేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వాహకులతో పాటు ఆశ్రమ నిర్వహకులు వీరేందర్ నాయక్, విమల,తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

**టీ మీడియా, అక్టోబర్ 24, పెద్దపల్లి బ్యూరో :**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారాం గ్రామంలోని శ్రీ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలోని అమ్మ వారిని దర్శించి మండలంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడి అశోక్ గౌడ్ మేడి తిరుపతి గౌడ్ దేవేందర్ గౌడ్ గుడ్ల నరేష్ ముంజల శ్రీనివాస్ మద్ది రాజయ్య మరియు కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కుటుంబానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఒక ఏటీఎం లా మారిపోయింది

- పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

**చింతకుంట విజయ రమణారావు**

**టీ మీడియా, అక్టోబర్ 24, పెద్దపల్లి బ్యూరో :**



కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ ఆయకట్ట అనతి కాలంలోనే కుంగడంతో బీఆర్ఎస్ అవినీతి బయటపడిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఆయన కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రములోని గౌడ కాలనీలో దుర్గమ్మ తల్లిని దర్శించుకొని అనంతరం విలేకరుల సమావేశంలో విజయరమణా రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ లక్షల కోట్ల అప్పులు చేసి కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు కడుతుంటే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరుగుతుందని నాణ్యత లేకుండా ప్రాజెక్టు నిర్మిస్తున్నారని కేంద్ర జలవనరుల శాఖకు ఎన్నిసార్లు నివేదించిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు అన్నారు. ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రాజెక్టులు కట్టిందని నాగార్జున సాగర్, శ్రీశైలం, ప్రాజెక్టు, లోయర్ మానేరు డ్యాం ఎన్నో ఏళ్ల క్రితం కడితే ఇంతవరకు చెక్కుచెదరలేదు అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రారంభిస్తే శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధాని అయిన తర్వాత ఆ ప్రాజెక్టుతో పాటు ఎస్సారెస్పీ కాలువలు పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించడం జరిగిందని అలాంటి ప్రాజెక్టు కూడా ఇంతవరకు ఏ లోపం లేకుండా ఉందన్నారు. ఇటీవల రాహుల్ గాంధీ పెద్దపల్లి, మంథని సభలో కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత లోపంతో అవినీతి జరిగింది అంటే కేటీఆర్ ఆ మాటలను వక్రీకరించి ప్రాజెక్టు చూస్తే తెలుస్తుంది అన్నాడని, ప్రస్తుతం నాణ్యత లేని పనులతో మేడిగడ్డ ప్రాజెక్టు వంతెన కుంగిందని దీనికి కేటీఆర్ ఏం సమాధానం చెప్తారని ఆయన ప్రశ్నించారు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి ఇంత అవినీతి జరిగి నాణ్యత లేకుండా పనులు చేసి ప్రజలకు భారము మోపిన సీఎం కేసీఆర్ తో పాటు కేటీఆర్, హరీష్ రావులు మేడిగడ్డ విషయంలో వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలి అని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు కాకుండా ఈ నియోజకవర్గంలో మానేరు, హుస్సేన్ మియా వాగులో వేసవి కాలంలో కట్టిన చెక్ డ్యాములు వాన కాలములోనే కుప్పకూలిపోయాయని దీంతో బిఆర్ఎస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రజల సొమ్ముతో ఎంత అవినీతి పాల్పడుతున్నారో రైతులు గమనించాలి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీరు పెద్దపెల్లి నియోజకవర్గ రైతులకు ఒక్క చుక్క కూడా అందలేదు అన్నారు. 2018 ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించేటప్పుడు బస్సులు పెట్టి సీఎం కేసీఆర్ రైతులకు ప్రాజెక్టు చూపించారని, ప్రస్తుతము కూడా ఇదే రైతులకు బస్సులు పెట్టి కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టు చూపించగలరా అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ ముఖ్యమైన ఆనకట్ట అని ఈ ఆనకట్ట కుంగితే కేంద్రంలో ఉన్న బిజెపి స్పందించడం లేదు అన్నారు. చిన్న చిన్న నేరాలు జరిగితేనే సిఐడి, ఈడి, సిబీఐ, తో విచారణ జరిపించే ఈ బీజేపీ ప్రభుత్వం మేడిగడ్డ ఆనకట్ట కుంగితె ఎందుకు స్పందించడం లేదు అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మేడిగడ్డ ఆనకట్టపై సంబంధిత ప్రత్యేక అధికారులతో దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రధానమంత్రి మోడీ, అమీషా, జల వనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శేకావత్ లు దర్యాప్తు జరిపించేందుకు ఎందుకు వెనకాడుతున్నారు అన్నారు. టిఆర్ఎస్, బిజెపి రెండు ఒకటే అన్నారు. అనంతరం మండలంలోని వివిధ పార్టీలకు చెందినవారు వెన్నంపెల్లి గ్రామానికి చెందిన ్ర%దీ=ూ% పార్టీ నాయకులు ఈర్ల నరేష్, ఇల్లందుల మహేష్, ఈర్ల నితిన్, వంశీకృష్ణ, ఈర్ల రాజు, కాశీపాక రమేష్, జంపాల పవన్, కాదసి మధుకర్, కోదాటి అరవింద్, వంశీ, సునీల్, అశోక్, మిడిదొడ్డి నితిన్,మధుకర్, రాజేందర్, రాజుకుమార్, మధుకర్,రాములు,లింగయ్య, మహేందర్ ఆనంద్, లింగయ్య, రాజలింగు,స్వామి, ఈర్ల సిధార్థ, అనిల్, విక్రమ్, శ్రవణ్, విష్ణువర్ధన్, గొర్రె ప్రసాద్

సొంత గూటికి తిరిగచ్చిన ఇదులపూర్ గ్రామానికి చెందిన నేదూనురి అఖిలేష్ వారితో పాటు మధు, ప్రవీణ్ రెడ్డి,అజయ్, బంధరపు కుమార్, భగత్,రాహుల్ పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని తెలిపిన విజ్ఞన్న. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు

గాజనవేన సదయ్య, నాయకులు పులి ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్.డి మునీర్, అల్లం దేవేందర్,క్రాంతి, బంగారు రమేష్, సబ్బని రాజమల్లు, డ్యాగెటి రామచంద్రం మరియు తదితరులు ఉన్నారు.